# اَلسَّتْرُ

# 7. సతర్ (దుస్తులు ధరించు) సిద్ధాంతములు

**మతసిద్ధాంతం 58 :** కేవలము ఒక గుడ్డలోనే నమాజు చేయుట చట్టబద్ధమైన విషయము కాని షరతు ఏమనగా భుజము కప్పబడి యుండవలెను.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ لَا يُصَلِّيَنَّ أَحَدُكُمْ فِي الثَّوْبِ الْوَاحِدِ لَيْسَ عَلٰى عَاتِقَيْهِ مِنْهُ شَيْءٌ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అబూ హురైరా (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : అంతిమ దైవ ప్రవక్త (స.అ.సం) గారు ప్రవచించారు. "మీలో ఏ వ్యక్తియైనా తన భుజములు కప్పుకొనకనే ఒక గుడ్డ ధరించి నమాజు సలుపరాదు " (బుఖారి, ముస్లిం)

**మతసిద్ధాంతం 59 :** నమాజులో ముఖము కప్పుకొనుట చట్టవిరుద్ధము.

**మతసిద్ధాంతం 60 :** నమాజు మధ్యలో మనిషి తన దుప్పటి రెండు కొనలను క్రిందికి వ్రేలాడ బెట్టుట చట్ట విరుద్ధము. దీనిని సదల్ అంటారు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ نَهٰى عَنِ السَّدْلِ فِي الصَّلَاةِ وَأَنْ يُغَطِّيَ الرَّجُلُ فَاهُ. رَوَاهُ أَبُوْدَاوُدَ وَالتِّرْمِذِيُّ.

హజ్రత్ అబూహురైరా (రజి) గారిలాతెలిపారు. హజ్రత్ రసూలుల్లాహ్ (స.అ.సం.) గారు నమాజులో "సదల్" మఱియు ముఖము కప్పుకొనుటను నివారించిరి. (అబూదావూద్, తిర్మిజీ)

**మతసిద్ధాంతం 61 :** బొడ్డునుండి తొడ వఱకు పురుషుని (దాచవలసిన) మర్మాంగము. దీనిని పర్దా చేయుట (గుడ్డతో కప్పుకొనుట) తప్పని సరి.

https://teluguislam.net

عَنْ عَلِيٍّ كَرَّمَ اللّٰهُ وَجْهَهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : لَا تُبْرِزْ فَخِذَكَ وَلَا تَنْظُرْ إِلٰى فَخِذِ حَيٍّ وَّلَا مَيِّتٍ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَه.

హజ్రత్ అలీ (రజి) గారు ఇలా తెలిపారు : దైవ ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. నీవు నీ తొడలను విప్పకుము మఱియు బ్రతికిన వ్యక్తి లేక చచ్చిన వ్యక్తి యొక్క తొడలను చూడకుము. (అబూదావూద్, ఇబ్నెమాజా)

**మత సిద్ధాంతం 62 : పైజామా, షల్వార్ లేక లుంగీ చీలమండలకు క్రిందిగా ఉంచుట నిషేదము.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: بَيْنَمَا رَجُلٌ يُّصَلِّيْ مُسْبِلٌ إِزَارَهٗ قَالَ لَهٗ رَسُوْلُ اللّٰهِ ﷺ اِذْهَبْ فَتَوَضَّأْ فَذَهَبَ وَتَوَضَّأَ ثُمَّ جَاءَ فَقَالَ رَجُلٌ يَارَسُوْلَ اللّٰهِ مَالَكَ أَمَرْتَهٗ أَنْ يَّتَوَضَّأَ؟ قَالَ: إِنَّهٗ كَانَ يُصَلِّيْ وَهُوَ مُسْبِلٌ إِزَارِهٖ وَإِنَّ اللّٰهَ لَا يَقْبَلُ صَلَاةَ رَجُلٍ مُّسْبِلٍ إِزَارَهٗ. رَوَاهُ أَبُوْدَاوُدَ.

హజ్రత్ అబూహురైరా (రజి) గారు ఇలా ప్రవచించారు : ఒకసారి ఒక వ్యక్తి నమాజు చేయుచుండెను. మఱియు అతని లుంగీ చీలమండల క్రింది వరకు వ్రేలాడుచుండెను. రసూలుల్లాహ్ (స.అ.సం.) గారు అతనికి ఇలా ఆదేశించారు "పోయివుజూచేయుము" ఆ వ్యక్తి వెళ్లి వుజూ చేసి వాపసురాగా ఒక వ్యక్తి ఇలా అడిగాడు " ఓరసూలుల్లాహ్! మీరతనిని వుజూ చేయుమని ఎందులకు ఆజ్ఞాపించితిరి?" ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా అన్నారు", లుంగీ క్రిందికి వ్రేలాడనిచ్చి నమాజు నలుపు వాని నమాజును అల్లాః స్వీకరించడు." (అబూదావూద్)

**మత సిద్ధాంతం 63 : నమాజు స్థితిలో స్త్రీ యొక్క పర్దా ముఖము మరియు అరచేతులను విడిచి, తలనుండి కాళ్ళవరకు ఉండవలెను.**

**మతసిద్ధాంతం 64 : తల మీద దుప్పటి లేక ముతక ముసుగు కప్పుకొనక పోతే స్త్రీ యొక్క నమాజు కానేరదు**

**మతసిద్ధాంతం 65 : నమాజులో స్త్రీ పాదములు కూడ కప్పబడి యుండవలెను.**

https://teluguislam.net

عَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا سَأَلَتِ النَّبِيَّ ﷺ أَتُصَلِّي الْمَرْأَةُ فِيْ دِرْعٍ وَخِمَارٍ وَلَيْسَ عَلَيْهَا إِزَارٌ؟ قَالَ: إِذَا كَانَ الدِّرْعُ سَابِغًا ظُهُوْرَ قَدَمَيْهَا. رَوَاهُ أَبُوْدَاوُدَ.

హజ్రత్ ఉమ్మెసల్మా (రజియల్లాహుఅన్హా) గారు దైవ ప్రవక్త (స.అ.సం.) గారిని ఇలా ప్రశ్నించారు. "స్త్రీ లుంగీ లేకుండా కేవలము పొడుగాటి అంగీ లేక ముసుగు గుడ్డతో నమాజు సలుపవచ్చునా? ప్రవక్త (స.అ.సం.) ఇలా ఆదేశించారు : "ఔను సలుప వచ్చును కాని అంగీ ఎంత పొడవు ఉండ వలెనంటే దానితో కాళ్లు పూర్తిగా కప్పబడవలెను." (అబూదావూద్)

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: لَا تُقْبَلُ صَلَاةُ حَائِضٍ إِلَّا بِخِمَارٍ. رَوَاهُ أَبُوْدَاوُدَ وَالتِّرْمِذِيُّ

హజ్రత్ ఆయిషా (రజి) గారి ఉల్లేఖన : మహా ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఉపదేశించారు. యుక్తవయస్సు వచ్చిన స్త్రీ నమాజులో దుప్పటి లేక ముతక ముసుగు గుడ్డ ధరించకపోతే నమాజు కానేరదు. (అబూదావూద్, తిర్మిజి)

https://teluguislam.net